# అనురాగమాలిక

"శేషూ!"...ఇదిపై బెర్తులోంచి వినిపిస్తున్న సుబ్రహ్మణ్యంగారి నాలుగో గర్జన. అంతవరకూ పరధ్యానంగా ఉన్న శేషు తండ్రిగారి గర్జనతో ఉలిక్కిపడి చుట్టూ కలయజూశాడు. తను ఇద్దరు గంగాభాగీరథీ సమానుల మధ్య చిక్కుకొని కూర్చున్నట్టు తెలిసింది. వారిద్దరికీ అవతల ప్రక్కగా చెరొక చిరంజీవి సౌభాగ్యవతి ఆసీనులై ఉన్నారు. తాము బెజవాడలో ఎక్కినప్పుడు ఆ బెంచీ మీద తాను తప్ప మరెవ్వరూ లేరు. ఈలోగా ఈ దుర్భర పరిస్థితి ఎప్పుడు సంభవించిందో శేషుకి అంతు చిక్కలేదు, అక్కణ్ణించి ఊడిపడదామన్నా, బండిలో నిల్చునేందుకూడా చోటులేదు. దానికితోడు ప్రక్కనున్న ముసుగు మనుషులిద్దరూ విసనకర్రలతో విసురుకుంటూ గీతా వ్యాఖ్యానం చేస్తున్నారు. విసనకర్రలు రెండూ శేషు మొఖం ముందు కల్సుకొని "హల్లో" అనుకుంటున్నాయి. కాస్తోకూస్తో తనకూడా చల్లగాలి సోకుతూనే ఉంది కదా అని వాటి సంఘర్షణకి తానేమో అంతరాయం కలించదల్చుకోలేదు. తండ్రిగారు ఐదవ గర్జనకి లంకించుకునే లోగానే శేషు అప్రయత్నంగా తలపైకెత్తి ఎదురుగా ఉన్న పైబెర్తులోని తండ్రిగార్ని చూసి "పిల్చారా నాన్నా" అందామనుకునే లోగానే, "ఏరా! పరధ్యానంగా ఉన్నావా?" అని హుంకరించబోయి ఎంచేతో నసిగేశారు. సమాధానం ఆశించే ప్రశ్న కాదు కాబట్టి శేషు తిరిగి పరధ్యానించడాని కుపక్రమించాడు.

నెలరోజుల క్రిందటి సంగతి మరోసారి బుర్రలో మెదిలింది. ఆ వేళ తాను కాలేజీనుంచి మామూలు వేళకే ఇంటికి వచ్చేశాడు. రోజూ తనకి స్వాగతమిచ్చే 'పిశాచి' ఆ వేళ ఎంచేతో కనబడలేదు. 'పిశాచి' అసలు పేరు జగదాంబ. తన రెండో అన్నగారి మూడేళ్ళ కూతురు. తనుముద్దుగా 'పిశాచీ' అని పిలుస్తాడు. జగదాంబ చిన్నాన్న పిలుపుతో ఎక్కడున్నా చిటికలో వచ్చేసేది. ప్రక్కింటి ఇంజనీరుగారి మూడో అమ్మాయి సుశీల 'శాటకీ' అని ముద్దుగా పిలుస్తుంది. ఇంజనీరుగారి రెండో అమ్మాయికి పిల్లలంటే మహాచెడ్డ కోపం. అయినా జగదాంబ ముద్దుమాటలకి మురిసిపోయి "ఏయ్ మొద్దూ" అని పిలుస్తూంటుంది. ఇక ఇంజనీరుగారి మొదటి అమ్మాయి పెద్ద మనిషి తరహాగా 'అమ్మాయ్' అంటుంది. కాఫీ టిఫినూ ముగించాక "వదినా పిశాచేదండీ?" అనడిగాడు.

"మధ్యాహ్నంనుంచీ ఇంజనీరుగారింట్లోనే మకాం వేసిందివాళ" వంట ఉపక్రమిస్తున్న వదినగారి సమాధానం. తాను సరాసరి ఇంజనీరుగారింట్లో జొరబడి సుశీల ముద్దులతో ఊపిరి సలపక గారాని కుపక్రమించబోతున్న జగదాంబిని చూశాడు. ముందు కొంచెం జంకినా తర్వాత గుండె ధైర్యం చేసుకొని జగదాంబిని బలవంతాన లాగేసుకున్నాడు. ఏం జరిగేదీ గమనించేలోపుగానే సుశీల ముద్దాడే

## శేషు

సమయానికి జగదాంబ చెంపకి బదులు శేషు చెంప ప్రత్యక్షమయింది. జగదాంబ ఈ విపరీత పరిణామానికి కాబోలు కిలకిలా నవ్వేసింది. ఇంజనీరుగారి రెండో అమ్మాయి పకపకా నవ్వేసింది. ఆగదిలో ఇంకెవరూ లేరు. ఓపావుగంట వరకూ శేషుకీ సుశీలకీ ఏం జరిగినదీ తెలియలేదు. ఇద్దరు నిశ్చేష్టులై ఒకరి ముఖాలొకరు చూచుకుంటున్నారు. పరిస్థితంతా అర్థమయాక సుశీల సిగ్గుతో సగం చచ్చిపోయింది. శేషు సంగతి సరేసరి. 'ఎందుకు వచ్చావ్రా భగవంతుడా' అనుకొని జగదాంబిని అక్కడే పడేసి గబగబా గదిలోకి పోయి దీర్ఘంగా ఆలోచించసాగాడు. తానామె చేతిలోంచి ఎందుకు తీసుకోవాలి పాపని? ఇంజనీరుగారు ఊళ్లో ఉన్నప్పుడు తప్ప వేళని తాను ఇవ్వాళ వాళ్లింట్లోకి ఎందుకు వెళ్లినట్లు? పాపం ఆఅమ్మాయి ఏమనుకుంటుంది? అక్కా చెల్లెళ్ళిద్దరూ కలసి ఇంజనీరుగారితో చెప్తే తన పరువు ప్రతిష్ఠ ఏంగాను?

"కాలేజీ లెక్చరర్వి; పెద్దమనిషి వనుకున్నానయ్యా" అని నలుగురిలోనూ అంటే ఇంకేమన్నా ఉందా?! పైగా సుశీలేం చిన్నపిల్ల కాదు. సుమారు ఇరవై ఏళ్ళుంటాయి. ఆయేడే తన కాలేజీలోనే మరో డిపార్టుమెంటులో డిమాన్‌స్ట్రేటర్‌గా జేరిందాయెను. ఇంజనీరుగారు చాలా శాంత స్వభావుడు. ఏంవిన్నా ఏంకన్నా చాలా నిదానంగా తన వివేకాన్ని పయోగించి పరిశీలించి మరీ పనులు చేస్తారు. ఆ విషయం తలలో మెదిలేప్పటికి కాస్త బెంగ తగింది. శేషుకి పైగా ఇంజనీరుగారికి తనమీద చాలా గౌరవం, మర్యాద. రెండేళ్ల క్రితం తను విశ్వవిద్యాలయంలో ఫస్టుక్లాసులో ప్రథముడుగా ఉత్తీర్ణుడయినపుడు తన తండ్రికన్నా ఎక్కువగా సంతోషించారు ఇంజనీరుగారు. అభిమానంకొద్దీ ఆయన ఆరోజున భారీఎత్తున విందు కూడా చేసి తన్నభినందించారు. ఇంజనీరుగారి మొదటిఅమ్మాయికి అప్పటికే పెళ్లయిపోయింది. రెండో అమ్మాయికి ఇటీవలే వివాహం చేశారు. మూడింటరెండు పాళ్ళు బెంగతీరిందాయనకు. ఇప్పుడిప్పుడే సుశీల సంగతి పట్టించుకొని వరాన్వేషణ చేస్తున్నారు. వాళ్ళ అమ్మాయిలందరిలోనూ సుశీలతోనే శేషు కొంచెం అధికంగా మాట్లాడేవాడు. ఆ అమ్మాయి కాలేజీలో శేషు కన్పించినప్పుడల్లా చిరునవ్వుతో "నమస్కారం మేష్టారూ" అంటూండేది. తనుకూడా చిరునవ్వుతోనే సమాధానమిచ్చేవాడు. సుశీల అంత అందగత్తె కాకపోయినా ఆమె చిలిపిచేష్టలు చలాకీ తనం అందర్నీ ఆకర్షిస్తాయి. ఆ వేళ జరిగిన సంఘటనతో శేషు సుశీలగురించి ఇంకా నిదానంగా ఆలోచించాడు. వాళ్ల నాన్నగారికి ఆమె ఆఖరికూతురు. సుబ్రహ్మణ్యంగారికి తను ఆఖరి కుమారుడు. ఆమె అక్కలిద్దరికీ పెళ్లిళ్ళయి పోయాయి. తన అన్నలిద్దరికీ కూడా పెళ్లిళ్లయాయి. ఈ విషయాలన్నీ ఇప్పుడే గ్రహించాడు శేషు. మరి కొంతకాలం వెనక్కి వెళ్లాడు శేషు. అప్పటికి తను ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఆ రోజుల్లోనే ఇంజనీరుగారు ప్రక్కవాటాలో అద్దెకుదిగారు. ఆమె అప్పుడు ఇంటర్ కాబోలు చదువుతోంది. వచ్చిన కొద్దిరోజులకే సుశీల నాలుగిళ్ల వాళ్లతోనూ పరిచయం చేసేసుకుంది. తమఇంట్లో శేషు, వాళ్లమ్మ, అమ్మమ్మ, రెండో అన్నయ్య, అతని సంసారం తప్ప ఇంకెవరూ లేరు. తన పెద్దన్నయ్య హైదరాబాదులోనే స్థిర



పడ్డాడు. ఏడాదికోసారి వచ్చి తల్లిదండ్రుల క్షేమ సమాచారాలు డైరీలో రాసుకుపోతుంటాడు. రెండో అన్నయ్య వాల్తేరు లోనే పని చేస్తున్నాడు.

తమ ఇంట్లోనే కాక ఆ నాలుగిళ్ల వాతావరణమంతటిలోనూ తనే చాలా చలాకీగా ఉంటూ అమితమైన పెంకితనం చేస్తూండే వాణ్ణి, అనుకునేలోగానే ఈ సుశీలవిషయం తెల్సింది. ఎలాగైనా ఆమెని ఏడ్పించాలని, ఆమెకంటె ఎక్కువగా పెంకితనం చేయాలని ప్రయత్నం చేశేవాడు తను. ఓ నాడు వాళ్లఅమ్మమ్మ జగదాంబని (అప్పటికింకా ఏడాది నిండలేదు) ఎత్తుకుని ఇంజనీరుగారింటికి పోబోతోంది శేషు చటుక్కున ఆపి పెన్నుతో జగదాంబ అరచేతిలో "పిశాచి" అని రాశాడు. ఓ గంట పోయాక తిరిగివచ్చిన అమ్మమ్మ చేతిలోని పాపని చటుక్కున తీసేసుకుని చూసి ఓ చిరునవ్వు నవ్వుకుని, "అమ్మ దొంగ" అని మనస్సులోనే అనేసుకుని, "ఇదెవరు వ్రాశారు మామ్మా?" అన్నాడు పాప రెండో చేతిమీదున్న 'తాటకి' అన్న అక్షరాలకేసి ఆశ్చర్యంగా చూస్తున్నట్లు నటిస్తున్నా ననుకుంటూ. అమ్మమ్మ ఏదో అర్థమయిపోయిన దాన్లా బోసినవ్వు నవ్వేసి, "ఆ ప్రశ్నకి సమాధానం ఆశించే అడిగేవా?" అంది. అప్పణ్నుంచే జగదాంబకి ఆ పేర్లు స్థిరమయిపోయాయి. మరోసారి, వాడుకగా కూరలిచ్చే పైడితల్లి మామూగానే తను లేచి కాఫీ ముగించే సమయానికి వచ్చింది. రోజూలాగానే ప్రశ్నిస్తున్నాడు శేషు- "ఒక్కొక్క వంకాయ ఇచ్చేనెర చెప్పు" అనీ, "గోరుచిక్కుడుకాయలు వందెలాగ" అనీ, "ఉల్లిపాయలు తుల మెలా ఇస్తున్నావు" అనీను. పైడితల్లికి ఇవన్నీ చిరపరిచితాలైన ప్రశ్నలే కొబట్టి ఏ సమాధానమివ్వదు. కాని ఆరోజుమాత్రం, "గోరుచిక్కుడుకాయలు డజను అరణాలు చేసి ఇచ్చానండి ఇంజనీరు గారింటోనూ" అంది. తనకో మెఱుపులాంటి ఆలోచన వచ్చింది. అమాంతం లేచి వెళ్లి ఓ కాగితం మీద, "గోరు చిక్కుడు కాయలు మీరెన్ని డజన్లు తీసుకున్నారో, ఏ ధర ఇచ్చేరో దయచేసి తెలవిస్తే మేమొక అరడజను తీసుకుందా మనుకుంటున్నాము" అని వ్రాసి మామ్మనో పావుగంటసేపు ప్రబతిమాలి ...ని ఆవుత్తరాన్ని సుశీలకిమ్మని పంపించేడు. ...మ్మకూడా చిరునవ్వుతో "సాధారణంగా ...గారేటు ఇరవై నిమిషాలు ప్రబతిమాలించు...డం! ఇవాల్టికి మాత్రమే నీకు అయిదు నిమిషాలు తగ్గించాను. జాగ్రత్త! ఇంక తగ్గే ...లేదు" అంటూ వెళ్లిపోయింది. అసలు ...మాధానమేరాదని ఆశించిన తనకి మామ్మ ...గితాన్ని తనకిస్తూగానే ఆశ్చర్యం వే...ంది. వెనుక ప్రక్క నూది మొనతో వ్రాసినట్లు రెండే రెండు పంక్తులు కన్పించాయి. గబగబా చదివేశాడు. అమాంతంగా కోపం, పౌరుషం రెండూ ఒకేసారి వచ్చేశాయి. మరోసారి చదువుకున్నాడు. "అబ్బే! మేము డజన్ల లెఖ్ఖన తీసుకోనేలేదండీ. చార్లో సువాసనకని రెండే రెండు గోరుచిక్కుడుకాయలు ఒక్కొక్కటి పావలా చొప్పున బేరమాడి పుచ్చుకున్నాము" అని ఉంది. తన ముఖంలోని భావాలు గమనించిన మామ్మ, "ఏమని ఉందిరా" అంది కొంచెం బిగ్గరగానే. తానసలు సమాధానమివ్వదల్చుకోలేదు. కాని సుశీల వాళ్ల వాటాకీ తమ వాటాకీ మధ్యన పచార్లుచేస్తోందని పసికట్టి తానేమంటాడో విందామనే కుతూహలంతోనే అలా పచార్లు చేస్తోందని గ్రహించి, తనుకూడా మరి కొంచెం బిగ్గరగానే, "ఆ! ఏం లేదు. ఆవిడకి పైత్యమట. డాక్టరు గోరుచిక్కుడుకాయ కషాయం త్రాగమన్నాట్ట. అది ఇంతోటి విశేషం" అన్నాడు. సుశీల కళ్ళు పెద్దవిచేసి, బుంగమూతిపెట్టేసి చరచరా ఇంట్లోకి వెళ్లిపోయింది.

# ★ అనురాగమాలిక ★

మరోసారి వాకిట్లో సుశీల చేయికొల్పుకోవలసిన పరిస్థితి వచ్చింది. తన తల్లి వద్దంటున్నా, "ఫర్వాలేదండీ. నాకు వంట బాగానే చాతవును" అంది. వాళ్ళి ఇద్దరక్కయ్యలు ఊళ్ళో లేరు. (వాళ్ళి భర్తలకి ఊళ్ళోనే ఉద్యోగాలు చేస్తున్నారు) తల్లి ఇంట్లోకి రాదు. అదీ పరిస్థితి. శేషు సంచీ పట్టుకొని బజారుకి బయల్దేరాడు. ఇంతలోనే సుశీల వీధిలోకి వచ్చి మామ్మతో (నిజానికి మామ్మ దగ్గర శేషుకి ఎంత చనువో సుశీలకూడా అంత చనువూ సంపాదించేసింది. ఎటొచ్చీ సుశీల "ఏమండీ మామ్మా" అంటుంది, తను ఉత్తినే, "మామ్మా" అనేస్తుంటాడు), "ఏమండీ మామ్మా! ఆయన బజారు కెళ్తున్నట్టున్నారు. మాకూడా ఏవైనా కావాలంటే తెమ్మని చెప్పరూ," అంది. మామ్మ తన దగ్గరికి రాకముందె తను కలగచేసుకుని, 'ఏవైనా' అంటే నాకర్థం కాలేదు మామ్మా! ఉదాహరణకు ఓ డజను గోరుచిక్కుడు కాయలుకి కావాలేమో కనుక్కో. లేకపోతే ఓ రెండు వీశెలు అరటాకులో, ఒ అరవంద విభూతి పళ్ళో కావాలేమో," అన్నాడు. తనకి కూడా నవ్వాగలేదు. కాని ఎలాగో నోరు కదల్చకుండా పెదవులు పళ్ళతో నొక్కిపట్టేడు. సుశీల ముఖం కందగడ్డలా అయింది. చరుక్కున, "ఏమీ అక్కర్లేదు. ఓ అర్థపావు కందిపచ్చడి వేరంచేసి తీసుకురమ్మనండీ" అని తన చమత్కారానికి తనే సంతోషిస్తూ ముసిముసినవ్వులో శేషువైపు ప్రప్రథమంగా ఓరచూపు చూసింది. అసలు సుశీలకి అలాంటి చూపులు చాతవునని కాని, ఈ సమయంలో ఆపని చేసేస్తుందని కాని, అనుకోని శేషుకి ఏనుగంతబలం వచ్చి హుషారుగా "కందిపచ్చడి సంగతి అంతలో చెప్పలేను కాని పత్యపు పచ్చడికి పనికివచ్చే స్వచ్ఛమైన మేలురకం పచ్చగడ్డి ఓమోపు పట్టుకొచ్చి పడేస్తాను."అని మరి తిరిగిఅడిగిచూడకుండా మెట్లు దిగి వీధిలోకి వచ్చేశాడు.


శతమూలికాదిలేహ్యము

5 భస్మములు 100 మూలికలు చేరినవి సెగ నవాయి మున్నగు సుఖవ్యాధులు. మేహ తోడ, మచ్చలు, పుండ్లు మాన్పి రక్తం శుభ్రపరచి బలము నరముల పటుత్వం కల్గించును. స్త్రీల ఋతుబాధలు అమిత నొప్పి నష్టసంతానము నివారించి సంతానం కల్గించును కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ భుజంగరాడ్వైద్యశాల

తాళ్ళరేవు - తూర్పుగోదావరి.


వాళ్ళ మామ్మ ఇలాంటివన్నీ నాటకం చూసినట్లు చూసి ఆనందిస్తుండేది. ఇలాంటివే ఎన్నో పాతసంఘటనలు గుర్తుకు రాగానే ముసిముసిగా నవ్వేసుకున్నాడు శేషు. కాని ఇవ్వాళటి సంఘటన గుర్తుకురాగానే అతని ఒళ్ళు మళ్ళా జలదరించింది. హఠాత్తుగా లేచివెళ్ళిఅద్దంముందు నిల్చున్నాడు. కాని తనకి సుశీల ముఖమే కన్పించింది. అందులో తాను కాస్సేపు ఆశ్చర్యపడేసి అద్దం ఓసారి తుడిచి, కళ్ళు నలుపుకొని మళ్ళా చూసుకున్నాడు. ఈ సారి శేషు కన్పించాడు. అనుకోకుండానే చెంపనోసారి తడుముకున్నాడు. అతని కేంతోచిందో ఏమిటో చిన్న చిరునవ్వు నవ్వుకొని ఇవతలపడ్డాడు.

ఉద్యోగం వచ్చిందగ్గర్నుంచీ శేషు బాగా మారిపోయాడు. ఇప్పుడు తనకి సుశీలను ఏడిపిద్దామనే కుతూహలమే లేదు. సుశీలకి తన నేడిపిద్దామనీ లేదు. ఏదో కొద్దిపాటి పరిచయమున్న పెద్దమనుషుల మల్లే ఉంటున్నారిద్దరూ ఇంజనీరుగారు ఊళ్ళో ఉన్నప్పుడు తప్ప సాధారణంగా వాళ్ళ గుమ్మంలోకి కూడా వెళ్ళడు తను.

ఆ వేళ సంఘటనతో సుశీల సుమారు అరగంటవరకూ జరిగినదాన్ని కూర్చి తలపోస్తూ సోఫాలో కూర్చుంది. వాళ్ళక్కలాన్సెక్కులులో నవ్వేస్తూ తల్లితో చెప్పేసింది జరిగిందంతా. తల్లి ఈ విషయాన్ని అంతగా పట్టించుకున్నట్టే లేదు. ఎప్పుడురాని శేషగిరిరావు ఇవ్వాళ హఠాత్తుగా ఈ వింత వాతావరణాన్ని సృష్టిస్తాడని ఎలా అనుకోగలదు తనుకి వచ్చినా ఒక కేక వేస్తే తనే వచ్చి వాళ్ళపాపని ఒప్పజెప్పేసేదికదా, అప్పుడు స్ఫురణకు వచ్చింది శేషు కాలేజీ నుంచి వచ్చేప్పటికి స్వాగతం చెప్పేపాపని తాను అటకాయించేసిందన్న విషయం. నిజానికి తాను అలాచేస్తున్నానని అనుకోనే లేదసలు. అందుకతను కోపగించే వేళలో పాపను లాక్కున్నాడో ఏమిటో? ఏది ఎలా ఉన్నా జగదాంబ, తన అక్కయ్య వరుసగా కిలకిలా పకపకా నవ్వేస్తుండగా అతని చెక్కిలి ముద్దాడేశానే అన్న విషయం గుర్తుకు రాగానే మరోసారి భారీఎత్తున ఆమె సిగ్గు పడిపోయింది. అతను తన్నపార్థం చేసుకున్నాడో ఏమిటో! రేపు తండ్రి రాగానే అతనో లేక అక్కయ్యో లేక తన తల్లో జరిగిందంతా పూసగుచ్చినట్లు చెబితే యింకేమన్నా వుందా? చచ్చేట్లు చీవాట్లు వేసెయ్యరూ? "అతను మంచివాడు కాబట్టి సరిపోయింది. లేకపోతే ఇదే విషయాన్ని అతను ఏ పదిమందిలోనో నాను మాత్రంగా అన్నా మన దుపవు ప్రతిష్ఠ లేవుపోయి అన్న సంగతి ఆలోచించావా? బొత్తిగా చిన్నపిల్లవి కనుకనా, ఇష్టం వచ్చినట్లల్లా గంతులేయడానికి" అని ఝాడించేస్తారే. అప్రయత్నంగా సుశీల కళ్ళలో రెండు నీటిబిందువులు నిలిచాయి. చటుక్కున లేచి కళ్ళు రెండూ తుడుచుకొని అద్దంముందు నుల్చుంది. ఎదురుగా తన రూపానికి బదులు ఏవేవో ఆకారాలు లీలగా పరుగెడుతున్నట్లు కనపడింది. సుశీల కొంచెం భయపడింది. కళ్ళు శుభ్రంగా తుడుచుకొని మళ్ళా చూసింది. ఈసారి తన ప్రతిబింబమె కనపడింది కాని ఆ ముఖంలో కళ లేదు. ఓ శవానికి ఫొటో తీసి ఉంచారా అన్నట్టుంది వేషం. ఓ అరగంట క్రితం పాపాయితో ఆడుకుంటున్న తను ఇంతలోనె ఇలా అయిపోయింది! బహుశా ఇదంతా తన భ్రమే నేమో! రుమాలుతో తన ముఖాన్నొకసారి తుడుచుకుంది. పెదవులు తుడుచుకొంటూండగా మరోసారి సిగ్గేసింది రుమాలువైపు అదోలా చూసి చటుక్కున ముద్దుపెట్టేసుకుంది. మనసులో ఏం మెదిలిందో ఏమిటో చిన్న కూనిరాగం తీస్తూ ఇంకా పట్టపగ్గాలు లేకుండా నవ్వుకుంటున్న అక్కయ్య దగ్గరికి వెళ్ళి, "పో అక్కయ్యా దూకావుటే అమ్మా"అంది.

ఆ రోజునుంచీ సుశీల శేషుని చూసినప్పుడల్లా తలవంచుకుని పోయేది. అదంతా కోపంలాగానే తోచింది. శేషుకి. తను కూడా ఆ అమ్మాయి కన్పించేసరికి అప్రయత్నంగానే తలవంచేసేవాడు. కాలేజీలో తోటివారంతా గుర్తించిన విశేష మేమిటంటే ఎప్పుడూ వినవచ్చే "నమస్కారం మేష్టరూ" ఇప్పుడు వినిపించటం లేదు.

శేషూ, అన్న మొదటి గర్జనతోటే ఈ సారి మెలకువ వచ్చింది శేషుకి. అప్పటికప్పుడే తండ్రి బిస్తరు సర్దేసి క్రిందికిదిగి తన ప్రక్కన కూర్చొని ఉన్నారు. తానిదివరలో ఈ ప్రపంచంలోకి వచ్చినప్పుడున్న పూర్వసువాసినీ ద్వయం, ఆ చిరంజీవి సౌభాగ్యవతుల జతమాత్రం లేవు' కంపార్టుమెంటులో. ఇదీ ఓ శుభసూచకమే నేమో అనుకున్నాడు మనసులో సుమారు పన్నెండయింది వాల్తేరులో జనతా ఆగేసరికి.

స్టేషనులో ఇంజనీరు గారు ఆయన మొదటి ఇద్దరమ్మాయిలు స్వాగతం చెప్పేసరికి, ఎన్నడూలేని ఈ కరుణారసవృష్టి ఏమిటి చెప్మా అని ఆశ్చర్యపోయేంతపనిచేసి మానేశాడు. "పెళ్ళికొడుకుని స్వయంగా తీసుకొనిపోడాని కొచ్చినట్లున్నారే" అన్న నాన్నగారి మాటలు తన కర్థం కాలేదు. బహుశా వాళ్ళి సుశీలకి పెళ్ళిసంబంధమేదైనా కుదిరిందేమో! అదేమిటో ఆ ఆలోచన కొంచెం కష్టంగానూ, వెగటుగానూ తోచింది. తనకి కలత తివ్వ

గానే తల్లితో బెజవాడ వెళ్ళాడు. ఇప్పుడు సెలవలైపోయాయి. ఇంకో వారంరోజుల్లో కాలేజీలు తెరుస్తారు. ఇంకోవారంరోజులు సెలవలున్నాయని తెలిసికూడా తండ్రికేం బుద్ధిపుట్టిందో, "వాల్తేరుపోదాం పదరా" అన్నారు. తను చెప్పేది విన్పించుకోకుండానే, "వారు మళ్ళా మళ్ళా సెలవు దొరకదురా" అంటూనే ప్రయాణానికి ఏర్పాట్లు చేయించారు.


ఇంటికొచ్చేసరికి వదినగారు ముసి ముసి నవ్వులతో ఆహ్వానించింది. అక్కడి వాతావరణం కొద్దిగా కొత్తగా తోచింది తనకు. తన కళ్ళు అప్రయత్నంగా ఒక వ్యక్తి కోసం గాలించాయి. సాయంత్రంవరకూ సుశీల కనిపించలేదు. సాయంత్రం రోజూ బీచికిపోయే సుశీల ఆరోజు వీధిలోకికూడా వచ్చినట్లు లేదు. "బహుశా ఊళ్ళో లేదేమో" అనుకున్నాడు. మరి అక్కగారిద్దరూ ఊళ్ళోనే ఉండగా తనెక్కడికి ఉడాయించినట్లు? వదిన నడుగుదామనుకున్నాడు కాని వేళాకోళం చేస్తుందేమోనని మానేశాడు.

ఆ రాత్రతనికి తిన్నగా నిద్రపట్టలేదు. ఆ మగత నిద్రలోనే కలలాంటదికాబోలు చిన్న సైజుది ఒకటొచ్చేసింది. తానూ, సుశీల ఒకే సోఫాలో దూరదూరంగా కూర్చున్నారు— "ఆహా! ఇది సంభవమా!" అనుకున్నాడు కొద్దిగా తెలివితెచ్చుకొని తరువాత ఏం జరుగుతుందో అనే కుతూహలంతో చటుక్కున మళ్ళా కలలోకి వచ్చేశాడు. కళ్ళు మూసేసి. సుశీల ఏదో మాట్లాడుతోంది. తను శ్రద్ధతో "ఊ" కొడుతున్నాడు. జగదాంబఓసారి వీధిలోకివచ్చి ఇద్దర్నీ చూసి కిలకిలా నవ్వుకుంటూ గదిలోకిపోయింది. ఓ పావుగంట కాబోలు అయివుంటుంది. ఇంతలో ఆగదిలోంచే జగదాంబే మళ్ళావచ్చింది. ఈసారి ఇదివరకు జగదాంబకన్నా చాలా పొడుగా ఉంది. చకచకానడిచేస్తోంది. తమవేపోసారి చూసి, ఈసారి కిలకిలా బదులు గలగలా నవ్వేసి లోపలికి పోయింది. తనింకా పూర్తిగా ఆశ్చర్యపోకముందే మళ్ళా జగదాంబ పైకివచ్చింది. ఈసారి చిన్నచీర జాకెట్టు తొడుక్కొని ఓ భూలోకరంభలా కన్పించింది. ఈసారి నవ్వు పకపకామని ధ్వనించింది. ఈసారి జగదాంబ లోపలికి వెళ్ళిపోలేదు. నేనేదో మాట్లాడుదామనుకున్నానుకొని సుశీలే తన సంశయం తీర్చేసింది. "లోపలికిపో జగదాంబా! వాళ్ళువాళ్ళ నిన్ను చూడటానికి వస్తున్నారు" "అలాగే పిన్నీ" అంటూ లోపలికి పోయింది జగదాంబ— "ఆహాహా! సినిమాల్లో ఆడపిల్లలు పెరిగినట్టే పెరిగావే పిశాచీ అనుకున్నాడు పూరిగా తెలివితెచ్చుకొని. అంగులో మరో విశేషం! "పిన్నీ" అని కమలా పిలుస్త సుశీలని. "వండర్ ఫుల్" అని పెద్ద పొలికేక పెట్టేశాడు. లేచికూర్చున్నాడు మంచంమీద. 'ఇంక నిద్రపోకూడదు' అని తీర్మానించుకున్నాడు. లైటు వేసి టైము చూశాడు పావుతక్కువనాలుగయింది. ఫర్వాలేదులే అనుకొని టూత్ బ్రష్తో మేడదిగేశాడు. తాను తప్ప ఇంట్లో మిగిలినవాళ్ళంతా అప్పటికప్పుడే ఎవరిపనులు వాళ్ళు చేసుకుపోతున్నారు.

సుమారు పదిగంటల వేళప్పుడు ఇంజనీరుగారు సుబ్రహ్మణ్యంగార్నీ, శేషునీ ఫలహారానికి పిలిచారు. తన కప్పుడే భోజనంవేళ కావస్తోంటే ఈవితంతు ఫలహారా లేమిటి చెప్మా అనుకొని కోడూ అదీ విప్పకుండానే పోస్టాఫీసునుంచి వచ్చిన తను తండ్రి వెనకనే వెళ్ళాడు. ఇంజనీరుగారింట్లో ముందుహాల్లో మూడుసోఫాలు వేయించారు. మధ్య సోఫాలో తనూ తండ్రీ కూర్చున్నారు. తమ కెదురుగా ఉన్న సోఫాలో ఇంజనీరుగారు కూర్చున్నారు. కుడిప్రక్కనున్న సోఫాలో ఇంజనీరుగారి పెద్దమ్మాయి, రెండో అమ్మాయి కూర్చున్నారు. ఉండుండి హఠాత్తుగా ఇంజనీరుగారు ఓ పొలికేక వేశారు. ఆయ నేమని కేకేశారో తన కర్థం కాకపోయినా, మరుక్షణంలో సుశీల, వాళ్ళమ్మ చాలాచాలా సరంజామాతో నింపిన రెండు పళ్ళేలతో ప్రత్యక్షమయేరు. అప్పటి సుశీల నిజంగా అప్సరసే అనిపించింది తనకళ్ళకు. ఆ వేళ ఎన్నడూ లేంది చాలా విచిత్రంగా అలంకరణ చేసుకుంది. వాళ్ళమ్మ తెచ్చిన పళ్ళెం తమ ముందుంచింది. అప్రయత్నంగా ఆమె కళ్ళూ తన కళ్ళూ కలుసుకున్నాయి. ఆనాటి సంఘటన తరువాత ఒకరికళ్ళనొకరు చూసుకోవడం ఇదే మొదటిసారి. ఆమె వెళ్ళి తండ్రి ప్రక్కగా కూర్చుంది కాఫీ ఫలహారాలయాక ఇంజనీరుగారే మొదలుపెట్టేరు. "ఏం నాయనా ఇవాళ్టి ప్రిపరేషన్లెలా ఉన్నాయి. అన్నీ మా సుశీల స్వహస్తాలతో చేసినవే! ఇదివరకు నువ్వు వేళాకోళం చేసేవాడివి మా అమ్మాయికి వంటే మీ చాతకాదంటూ."

అది నిజమే ఒకప్పుడు కాని ఇవ్వాళ్టి పదార్థాలు 'అన్నీ'

(మిగతా 43 లో)



వంపటం అంతర్యం ఏమిటో గ్రహించావ్‌?" అని అడిగాడు గోపాల్.

"చిత్తం, లేదు" అన్నాడు శశి.


"ఆమె వయసులో ఉన్న ఆవిడ, రక రకాలవాళ్ళూ కూడా ఉన్నాయి ఆమెని గురించి—"

గోపాలే ఇలా అనటమూ? సిగ్గుతో క్రుంగిపోయాడు శశి. నెమ్మదిగా "ఇవన్నీ మీ కల్పనలు నాన్నా!" అన్నాడు.

గోపాల్ ఒప్పడలేదు. "ఇటీవల నువ్వెందుకిలా అయిపోతున్నావో నాకు అంతు పట్టకుండా ఉంది. శశీ! నీ మంచికోసం ఏదైనా చెప్పినా ఊరికే తర్కించటం మొదలెడుతున్నావ్. ప్రపంచంలో ఎంత జాగ్రత్తగా–ఎంతదూరం ఆలోచించి మసలుకోవాలో – ఆ జ్ఞానం నీకిప్పటికీ ఇంకా రాలేదు. ఇప్పుడిప్పుడే కాస్త వృద్ధిలోకి వస్తున్న వాడివి నువ్వు. ఇప్పుడే ఏదైనా చెడ్డపేరు తెచ్చుకున్నావంటే – ఏమిటి అది కూడా చెప్పాలా ఇంకా నేను? ఆమెకి చికిత్స చేసే భారం నీపైన పెట్టుకుంటే – యామినీ కవిరాజ్ ఉండగా కుర్రవాడికి తనకెందుకింత లేనిపోని ఆరాటం అని లోకులు ఆడిపోసుకోరూ? వయసువచ్చిన పిల్లలు అందరిళ్ళలోనూ ఉంటారు. ఇవాళ మళ్ళీ ఎవరైనా పిలుస్తారా నిన్నూ?" అన్నాడు.

శశికి కోపంవచ్చింది, కాని చిన్నప్పుడు కొంచెం వయస్సు వచ్చాక కూడా యీ యముడికి భయపడడం అతడిలో ఓ సంస్కారంగా పరిణమించింది. రెప్ప వాల్చకుండా గోపాల్ అలా తీక్షంగా చూడటంలో శశి రెప్పలు వాల్చుకున్నాడు. 'నువ్వలా' వాళ్లింటికి వెళ్లటం యామినీ బాబాయ్‌కు కూడా ఇష్టంలేదు' అన్నాడు గోపాల్ మళ్లీ.

శశి మెదలకుండా ఊరుకోవటంతో గోపాల్‌కి సంతోషంవేసింది. వయస్సు వచ్చిన కొడుకుని వశపరచుకోవటంకంటె – మహోత్రమైన విజయం లేనేలేదు లోకంలో...ఇటీవల చిన్న విషయమైనా పెద్ద విషయమైనా ప్రతీదాంట్లోనూ తండ్రీ కొడుకులకు ఘర్షణవస్తోంది. తగాదాలు– విరోధాలు ఏంకావు, వాదం – అభిప్రాయభేదం, అజ్ఞ అవిధేయత, వైరుధ్యం...ప్రాపంచిక విషయాల్లో తండ్రి తనకంటె చాలా కాకలుతీరినవాడని కనుక ఇలా శకలు వెయ్యాలనే చూస్తూఉంటాడని శశి ఇన్నాళ్ళకివాళ గ్రహించగలిగాడు. గోపాల్ ఇంకా ఏవో అన్నాడు. అన్నిటికీ శశి మెదలకుండా ఊరుకున్నాడు. చివరి కతడి ముఖంలో కాఠిన్యాన్ని చూసి ఇంక మనమేమీ మాట్లాడకూడదని ఆగాడు గోపాల్.



అమెరికాలోని పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలో విజిటింగ్ లెక్చరర్ గా పనిచేయడానికై వెళ్ళిన పద్మయప్ప కళాశాల ప్రొఫెసర్ నారాయణ నంబియార్.

భోజనాలూ అవీ అయాక శశి యామినీ కవిరాజ్ ఇంటికి వెళ్ళాడు.

శశిని చూసి యామినీ కవిరాజు పొంగిపోలేదు. వీధిచావిడిలో కూర్చుని అతడప్పుడు శిష్యులకు నోటితోనే మందులు తయారుచేసే పద్ధతులు బోధిస్తున్నాడు. ప్రక్క పాకలో ఏవో మందులు పుటం పెటినట్లున్నారు. నాలుగు వైపులా వాసన చుట్టేసింది. శశిని చూసి, యామిని కళ్ళదాలు తీసి, "ఇదేమిటి శశీ ఇలా వచ్చావ్? కూర్చో" అన్నాడు.

"సేన్‌దీదీకి జబ్బుగా ఉందని తెలిసింది తాతగారూ! ఓసారి చూసి వెడదామని వచ్చాను" అన్నాడు శశి.

"జబ్బా?" అంటూ నవ్వి—"ఎవరు చెప్పారు? నిన్న కాస్త జ్వరంమాత్రం వచ్చినటుంది. కాదురా కుంజూ? ఇవాళింకా జబ్బేక్కడుంది?" అన్నాడు యామిని.

"అయితే ఇంకేదైనా పనిఉండి కబురు చేశారేమో!" అంటూ శశి లోపలికి వెళ్లాడు.

(ఇంకా వుంది.)

## అనురాగమాలిక

(31 వ పేజీ చూడండి)

తనే చేసిందంటే చాలా ఆశ్చర్యంగానే ఉందిమరి. ఆయన చెప్పిందానికి తనేమీ సమాధానమివ్వలేదు. కాసేపువలు గురూ మూగవాళ్ళలా కూర్చున్నారు. తరువాత సుబ్రహ్మణ్యంగారే నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ "సాయంకాలానికల్లా ఏవిషయమూ తేల్చి చెపాను" అంటూ లేచారు. లేచిందే తడవుగా తాను గబగబా ఇంట్లోకి పుడాయించాడు.

"ఏమండీ! పిల్ల నచ్చిందా?" అంది వదిన చాలా అమాయికత్వంగా నటిస్తూ. "దేన్ని గురించండీ మీరు మాట్లాడేది" అన్నాడు తాను ఆశ్చర్యం. తండ్రివచ్చి పరిసితంతా విడమర్చి చెప్పిందాకా తనకంతా అయోమయంగా కన్పించింది. అంతా విన్నాక, "ఓరి నీ! నాకు తెలియకుండానే పెళ్ళి చూపులు కానిచ్చేశావే! భలే వాడివిరా శేషూ" అని మనసులో అనుకుని, మనసులోనే బుజంమీద చరుచుకొని, పైకిమాత్రం హుందాగా "ఆలోచించి సాయంత్రం చెపాను" అన్నాడు. శేషు తన మనస్సులోనే బుజంమీద చర్చుకోడం గమనిస్తూనే ఉన్నారు సుబ్రహ్మణ్యంగారు తన మనోనేత్రంతో. తరవాత మామూలు కళ్ళతో చూసి "ఆలోచించుకో! సాంప్రదాయమైన సంబంధం. ఆ అమ్మాయికూడా నువ్వు నచ్చావుట, ఎప్పెన్నట" అనేసి ఆయన గదిలోకి వెళిపోయారు.

ఆరోజు తాను కాలేజీనుంచి వచ్చే సమయానికి సుశీల జగదాంబని ముద్దుల్లో ముంచేసోంది. ఈసారి పాప రాగాని ఉపక్రమించలేదు. పిన్నిగారి చేతుల్లోంచి పినతండ్రిగారి చేతుల్లోకి ఎగిరి గంతేసింది. "చూశావుటే దీని చమత్కారం! ఇకనుంచీ దీన్ని అస్మదాదులు 'ప్రణయపిశాచీ' అని వ్యవహరిస్తారు" అన్నాడు. సుశీలకూడా తక్కువేం తినలేదు. "అస్మదాదులు దీని నామధేయాన్ని ప్రణయతటకీ అని మార్చేస్తారు" అంది. "అమ్మ దొంగా" అనుకుని, "ఏడిశావు. అంతకన్నా "ప్రళయతటకీ" అను. మాచక్కగా వుంటుంది" అని అందుకున్నాడు. సుశీలకూడా చటుక్కున "అయితే మీరు "పిశాచీ ప్రణయం" అంటే ఇంకా భేషుగ్గా ఉంటుందేమో!" అంది మాట తిప్పుకుంటూ.

★

